# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 104 | పేజీలు : 08 | మంగళవారం | 21-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


# అమెరికాను నమ్మలేం..

## రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు: ఇరాన్

- అమెరికా వైరుధ్యపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శ
- ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేయడమే ఇందుకు నిదర్శనమన్న ఇరాన్
- అమెరికాపై నమ్మకం లోపించిందని, జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత అని స్పష్టం

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

అమెరికాతో జరగాల్సిన తదుపరి దశ చర్చల్లో పాల్గొనడంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ సోమవారం స్పష్టం చేసింది. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత చర్యలు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలోనే ఈ వైఖరి తీసుకున్నట్లు తెలిపింది. టెహ్రాన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్

# వెనుక ఉన్న మచ్చలన్నీ తెలుసు



2

- జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ నాకు తెలుసు: రేవంత్ రెడ్డి
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం
- పాపాల భైరవుడు అధికారంలోకి రావాలని జీవన్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం
- 14 సార్లు బీఫామ్ ఇస్తే మోసం చేసి వెళ్లారని ఆగ్రహం

హైదరాబాద్ పల్స్,జయశంకర్ భూపాలపల్లి

జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ తనకు తెలుసని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సభా వేదిక నుంచి ఆయన రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ, "ప్రజా పాలన పోవాలి, పాపాల భైరవుడు అధికారంలోకి రావాలి" అని ఒక పెద్దమనిషి అంటున్నారని, ఫామ్ హౌస్‌లో పడుకునే పాపాల భైరవుడు మళ్లీ ఎందుకు రావాలని ప్రశ్నించారు.

# పర్యటన వెనుక పెద్ద ప్రణాళికే ఉంది

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

- కేసీఆర్ బయటకు వస్తుంటే.. హరీశ్ ఢిల్లీకి వెళ్లరన్న చామల
- తన భవిష్యత్తుపై హరీశ్ స్పష్టతతో ఉన్నారని వ్యాఖ్య
- జీవన్ రెడ్డి చేరిక వల్ల బీఆర్ఎస్‌కు లాభం కంటే నష్టమే ఎక్కువన్న చామల

2



# ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డి

- బీఆర్ఎస్ పార్టీలో చేరగానే,జీవన్ రెడ్డికి కీలక పదవి ఇచ్చిన కేసీఆర్
- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటన
- తెలంగాణ భవిష్యత్తు ప్రయోజనాల కోసం జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరినట్లు వెల్లడి
- కరీంనగర్ జిల్లా బాధ్యతలు అప్పగిస్తానన్న కేసీఆర్

2





# దోచుకుంటే సహించేది లేదు

2

- తరుగు పేరుతో రైతులను దోచుకుంటే సహించేది లేదు:పాడి కౌశిక్ రెడ్డి
- హుజూరాబాద్ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కౌశిక్ రెడ్డి
- తరుగు పేరుతో రైతులను నష్టపరుస్తున్నారని మండిపాటు
- ప్రతి గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్

# నేతాజీపై పదేపదే పిటిషన్లా?

## సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

- నేతాజీపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని కొట్టివేసిన సుప్రీంకోర్టు
- నేతాజీని 'జాతీయ పుత్రుడిగా' ప్రకటించాలన్న వినతి తిరస్కరణ
- పదేపదే ఇలాంటి పిటిషన్లు వేయొద్దని పిటిషనర్‌కు తీవ్ర హెచ్చరిక
- చారిత్రక అంశాలపై తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన ధర్మాసనం
- గతంలో నేతాజీ అస్థికలపైనా ఇలాంటి పిటిషన్‌ను తిరస్కరించిన వైనం



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు సంబంధించిన చారిత్రక అంశాలపై పదేపదే ప్రజాప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలు కావడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. భారత స్వాతంత్ర్యం నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఏ) వల్లే సాధ్యమైందని ప్రకటించాలని, ఆయనకు 'జాతీయ పుత్రుడు' హోదా ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సోమవారం కొట్టివేసింది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. పిటిషనర్ పినాక్‌పాణి మొహంతి గతంలోనూ ఇదే తరహా పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "కేవలం పాప్యులారిటీ కోసమే పిటిషనర్ ఇలాంటి పనులు చేస్తున్నట్లు కనిపిస్తోంది. చారిత్రక వాస్తవాలను న్యాయస్థానాలు నిర్ధారించలేవు" అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. పిల్ అధికార పరిధిని దుర్వినియోగం చేయవద్దని పిటిషనర్‌ను హెచ్చరించింది. నేతాజీ

# కాళేశ్వరం కూలిపోవడం కేసీఆర్ అవినీతికి నిదర్శనం



2

హైదరాబాద్ పల్స్,జయశంకర్ భూపాలపల్లి

కాళేశ్వరం ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడ్డారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అద్భుతమని మాజీ సీఎం కేసీఆర్ అన్నారని పేర్కొన్నారు. సోమవారం మేడిగడ్డ బ్యారేజీను పరిశీలించి ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఎన్డీఎస్ఏ నిపుణులు, ఇరిగేషన్ అధికారులతో సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,



2

# బీఆర్ ఎస్ లో అంతర్గత పోరు మొదలు

## ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

బీఆర్ఎస్‌లో భగ్గుమంటున్న అంతర్గత యుద్ధానికి జీవన్ రెడ్డి చేరిక నాంది పలికిందని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. జీవన్ రెడ్డి చేరికను హరీష్ రావు

# హరీశ్ ఢిల్లీ టూర్ వెనక మతలబేంటి..?

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2



హైదరాబాద్ పల్స్,జగిత్యాల

యేదాది తర్వాత మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు వస్తున్నారని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఇలాంటి సమయంలో హరీష్ రావు జగిత్యాలకు రాకుండా ఢిల్లీ ఎందుకు వెళ్లాడో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌లో ముసలం మొదలైందని, పార్టీలో తీవ్ర వర్గపోరు నడుస్తోందని వ్యాఖ్యానించారు. కవిత మొదటి నుంచి

# అమెరికాను నమ్మలేం..

మొదటి పేజీ తరువాయి

విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘేయి ఈ విషయాలు వెల్లడించారు. "తదుపరి చర్చల గురించి మేము ఇంకా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు" అని ఆయన స్పష్టంగా చెప్పారు. దౌత్య మార్గాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే అమెరికా ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం నుంచే అమెరికా నుంచి తమకు వ్యతిరేకత, ఫిర్యాదులు ఎదురయ్యాయని బాఘేయి పేర్కొన్నారు. తాజాగా ఆదివారం రాత్రి హర్మూజ్ జలసంధిలో ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేసిందని, ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, దురాక్రమణ చర్య అని ఆరోపించారు. అయితే, అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నించిన ఇరాన్ కార్గో షిప్‌ను అడ్డగించి, స్వాధీనం చేసుకున్నామని ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే.అమెరికా చర్యల్లోని ఈ అస్థిరత, చర్చల ప్రక్రియపై తమకున్న అపనమ్మకాన్ని మరింత పెంచుతోందని బాఘేయి అన్నారు. గతంలో అమెరికా రెండుసార్లు దౌత్యానికి ద్రోహం చేసిందని, తమ సార్వభౌమత్వంపై దాడి చేసిందని గుర్తుచేశారు. ఈ అనుభవాలను విస్మరించలేమని, జాతీయ ప్రయోజనాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే భవిష్యత్ మార్గంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.కాగా, ఏప్రిల్ 21 పాకిస్థాన్ రాజజధాని ఇస్లామాబాద్ లో చర్చలు ఉంటాయని ట్రంప్ చెబుతున్న నేపథ్యంలో, ఇరాన్ తాజా ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# పెద్ద ప్రణాళికే ఉంది

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు మునిగిపోయే పడవలా మారిందని, ఆ పార్టీలో అంతర్గత విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ పర్యటనపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఏడాది తర్వాత ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తుంటే, హరీశ్ రావు మాత్రం ఢిల్లీకి వెళ్లడం వెనుక పెద్ద వ్యూహమే ఉందని, ఆయన అక్కడ ఎవరిని కలిశారో త్వరలోనే బయటపడుతుందని పేర్కొన్నారు. హరీశ్ రావు తన భవిష్యత్తు ప్రణాళికలపై స్పష్టతతో ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు.ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అంశంపై స్పందిస్తూ.. ఆయన చేరిక ఆ పార్టీ నేతలకే ఇష్టం లేదని ఎంపీ అన్నారు. ముఖ్యంగా హరీశ్ రావు ఎప్పుడూ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించలేదని, కేటీఆర్ బ్రతిమిలాడితేనే ఆయన జగిత్యాల వెళ్లారని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి చేరిక వల్ల బీఆర్ఎస్‌కు లాభం కంటే నష్టమే ఎక్కువని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి సముచిత స్థానం ఇచ్చినా, ఆయన అక్కడ ఉంటూనే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడారని మండిపడ్డారు.బీఆర్ఎస్‌లో చేరిన సీనియర్ నేతల పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరంగా ఉందని, జీవన్ రెడ్డి కూడా అక్కడ ఒక్కరోజు మాత్రమే వీఐపీ అని చామల ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ బలహీనపడిందని చూపించడానికే బీఆర్ఎస్ ఇలాంటి చేరికలను ప్రోత్సహిస్తోందని, కానీ క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ కు భవిష్యత్తు లేదని ఆయన స్పష్టం చేశారు.

# దోచుకుంటే సహించేది లేదు

మొదటి పేజీ తరువాయి

వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హుజురాబాద్ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మండిపడ్డారు. ముఖ్యంగా 'తరుగు' పేరుతో క్వింటాల్‌కు కిలోల చొప్పున కోతలు విధిస్తూ రైతులను నష్టపరుస్తున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. "రైతు కన్నీరు పెడితే రాజ్యం బాగుండదు" అని వ్యాఖ్యానించిన ఆయన, ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీలు, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని, విక్రయించిన ధాన్యానికి నగదు సకాలంలో రైతుల ఖాతాల్లో జమ కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, భారీ సంఖ్యలో రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతాజీపై పదేపదే పిటిషన్లా?

మొదటి పేజీ తరువాయి

పుట్టినరోజు జనవరి 23, ఐఎన్ఏ వ్యవస్థాపక దినోత్సవం అక్టోబర్ 21 తేదీలను జాతీయ సెలవులుగా ప్రకటించాలని, కటక్‌లోని ఆయన జన్మస్థలాన్ని జాతీయ మ్యూజియంగా గుర్తించాలని పిటిషన్‌లో కోరారు.భవిష్యత్తులో పినాక్‌పాణి మొహంతి ఇదే అంశంపై ప్రజా ప్రయోజనాల పేరుతో ఎలాంటి వ్యాజ్యం దాఖలు చేసినా స్వీకరించవద్దని సుప్రీంకోర్టు తన రిజిస్ట్రీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.అంతకుముందు, నేతాజీ భౌతిక అవశేషాలను జపాన్ నుంచి భారత్‌కు తీసుకురావాలని కోరుతూ మార్చి 12న దాఖలైన మరో పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించడం తెలిసిందే. "ఈ అంశంపై ఇంకెన్నిసార్లు కోర్టుకు వస్తారు?" అని అప్పుడు ప్రశ్నించిన ధర్మాసనం, నేతాజీ ఏకైక చట్టబద్ధమైన వారసురాలిగా ఉన్న ఆయన కుమార్తె అనితా బోస్ నేరుగా కోర్టును ఆశ్రయించాలని సూచించింది. ఆమె తెరవెనుక నుంచి పోరాడలేరని కూడా వ్యాఖ్యానించింది.

# బీఆర్ ఎస్ లో అంతర్గత పోరు మొదలు

మొదటి పేజీ తరువాయి

జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని అన్నారు. కేటీఆర్ బతిమాలుకుని హరీష్ రావును జగిత్యాలకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందంటే, బీఆర్ఎస్‌లో పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థమవుతోందన్నారు. కేసీఆర్ ఫాంహౌస్‌కు జీవన్ రెడ్డి వెళ్లినప్పుడు హరీష్ రావు కనిపించకపోవడం, ఇప్పుడు జగిత్యాల సభకు కూడా వెళ్లకపోవడం వెనుక పెద్ద రాజకీయ కథ ఉందన్నారు.బీజేపీ నేతలతో కలిసి హరీష్ రావు రహస్యంగా ఢిల్లీ వెళ్లారనే అనుమానాలు బలపడుతున్నాయని, పార్టీకి వెన్నుపోటు పొడిచే కుట్ర జరుగుతోందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని దయాకర్ అన్నారు. పార్టీలో చీలికకు హరీష్ రావే కేంద్రబిందువుగా మారారని, అసంతృప్తితో బయటకు వెళ్లే పరిస్థితి ఆయనకే వచ్చిందన్నారు. జీవన్ రెడ్డి చేరికతో బీఆర్ఎస్‌లో ముసలం మొదలైందని, నాయకత్వంపై నమ్మకం కోల్పోయిన పరిస్థితి కనిపిస్తోందని విమర్శించారు. హరీష్ రావును టార్గెట్ చేస్తూ మాట్లాడిన కవిత ఇప్పటికే పార్టీకి దూరమైందని, ఇప్పుడు మిగిలింది ఎవరు? వెళ్లేది ఎవరు? అన్న చర్చ బీఆర్ఎస్‌లో నడుస్తోందని అద్దంకి దయాకర్ ఎద్దేవా చేశారు.

# హరీశే ఢిల్లీ టూర్ వెనక మతలబేంటి..?

మొదటి పేజీ తరువాయి

హరీష్ రావు గురించి చెబుతూనే వచ్చిందని, చివరకు ఆమెనే పార్టీని వదిలి వెళ్లిపోయిందన్నారు. ఇప్పుడు హరీష్ రావు ఢిల్లీ వెళ్లడం వెనుక అసలు కారణాలు ఏమిటో త్వరలో బయటపడతాయని అన్నారు. హరీష్ రావు ఢిల్లీలో ఏ పార్టీని సంప్రదిస్తున్నాడన్న విషయాలు కూడా వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ రెండు భాగాలుగా చీలిపోయే పరిస్థితి కనిపిస్తోందని, అక్రమ డబ్బుతో జగిత్యాలలో జనసమీకరణ చేస్తున్నారని ఆరోపించారు. జీవన్ రెడ్డి భుజంపై తుపాకీ పెట్టి ప్రభుత్వాన్ని తిట్టించాలని చూస్తున్నారని విమర్శించారు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల కుట్ర, అక్కసు, కుతంత్రం ఎందుకని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పదవికి గౌరవం లేకుండా అహంకారంతో కేటీఆర్ మాట్లాడుతున్నారని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మండిపడ్డారు.



# వెనుక ఉన్న మచ్చలన్నీ తెలుసు

మొదటి పేజీ తరువాయి

లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు జెండా మోస్తే అధికారంలోకి వచ్చామని, మరి పాపాల భైరవుడు అధికారంలోకి ఎందుకు రావాలో పార్టీ మారుతున్న పెద్ద మనిషి చెప్పాలని అన్నారు.నాలుగు దశాబ్దాలకు పైగా పార్టీలో ఉండి, తన కుటుంబానికి ఎన్నో పదవులు తీసుకున్నారని జీవన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 14సార్లు బీఫామ్ ఇస్తే ఇప్పుడు మోసం చేసి వెళ్లిపోయారని విమర్శించారు. ఓడిపోయినప్పటికీ ఎన్నోసార్లు పదవులు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఆయనను గౌరవించిందని అన్నారు. ఏడాది పాటు పదవి లేకపోయేసరికి జీవన్ రెడ్డి కార్యకర్తల గుండెలమీద తన్ని శత్రువు పంచన చేరారని మండిపడ్డారు.ఈ ప్రజాప్రభుత్వం పోవాలని జీవన్ రెడ్డి ఎందుకు పిలుపునిస్తున్నారో చెప్పాలని నిలదీశారు. ఒక వ్యక్తికి పదవి రాకుంటే ప్రభుత్వం పోవాలా అని మండిపడ్డారు. నేరెళ్లలో ఇసుక లారీలతో తొక్కించినందుకు, వాస్తు బాగా లేదని బాగున్న సచివాలయాన్ని కూల్చినందుకు, కుటుంబంలో అందరూ ఫామ్ హౌస్ కట్టుకున్నందుకు, పేదలు కట్టుకోవడానికి ఉపయోగపడని బతుకమ్మ చీరలు పంచినందుకు పాపాల భైరవుడు మళ్లీ అధికారంలోకి రావాలా అని నిలదీశారు."కేసీఆర్, నీకు ప్రతిపక్ష హోదా కూడా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటాను. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో, నేనే తేల్చుకుందాం" అని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ పోతున్నామని అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గతంలో ఎవరికీ రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

# ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీలో చేరిన జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి పార్టీ అధినేత కేసీఆర్ కీలక పదవిని ప్రకటించారు. జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. జగిత్యాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ప్రయోజనాల కోసం ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. రాజకీయాల్లో ఎందరికో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి జీవన్ రెడ్డి అన్నారు.భిన్న రాజకీయ వేదికల కారణంగా వేర్వేరుగా పనిచేశామని, వేర్వేరు పార్టీల్లో ఉన్నప్పటికీ తామిద్దరం మంచి స్నేహితులమని తెలిపారు. ఇద్దరం కలిసి ఎంతో పని చేశామని, నాలుగున్నర దశాబ్దాలుగా తాము స్నేహితులమేనని తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జీవన్ రెడ్డి తనను కలిసి ఒక బ్రిడ్జి అడిగారని గుర్తు చేసుకున్నారు. ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరితే అన్ని నియోజకవర్గాల్లో ఆ ప్రభావం ఉంటుందని వ్యాఖ్యానించారు.ఆయనకు పదవులు కొత్తకాదని, నికార్సైన వ్యక్తి అని కేసీఆర్ అన్నారు. అన్నదమ్ముల్లా కలిసి పనిచేద్దామని ఆయనకు చెప్పానని, ఇక నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యతలు ఆయన భుజాల పైనే పెడతానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే జీవన్ రెడ్డికి బ్రహ్మాండమైన పదవి వస్తుందని తెలిపారు. జగిత్యాల యుద్ధం మీ వంతు తెలంగాణ యుద్ధం మా వంతు అన్నారు.ఒకప్పుడు తెలంగాణ భయంకరమైన పరిస్థితుల్లో ఉండేదని, తాము ఎమ్మెల్యేలుగా ఉన్నప్పటికీ ఏమీ మాట్లాడలేని పరిస్థితి ఉండేదని అన్నారు. అసెంబ్లీలో తెలంగాణ అనే పదాన్ని నిషేధించిన రోజులు ఉండేవని అన్నారు. మన బతుకు, మన భాష, మన ఉద్యోగాల మీద దాడి జరిగేదని అన్నారు. హైదరాబాద్‌లో నిరసన తెలిపేందుకు వస్తే బషీర్‌బాగ్ కాల్పులు జరిపారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తాను బయలుదేరితే అవహేళనలు చేశారని అన్నారు.

# కాళేశ్వరం కూలిపోవడం కేసీఆర్ అవినీతికి నిదర్శనం

మొదటి పేజీ తరువాయి

అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్ జైన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లోపాలపై ఎలా ముందుకెళ్లాలో ఓ స్పష్టత వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారమని చెప్పుకొచ్చారు. సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్నాకే అధికారులు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. సేకరించిన శాంపిల్స్ రిజల్ట్‌కు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. ఎన్డీఎస్ఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు.

ప్రతి పనిలో ఎన్డీఎస్ఏ అప్రూవల్ తీసుకుని పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావును.. కాళేశ్వర్ రావు అని అప్పటి గవర్నర్ నరసింహన్‌తో చెప్పించారని ప్రస్తావించారు. కేసీఆర్ అవినీతిని ప్రకృతే గుర్తించి మొదట బయటకు తీసిందని తెలిపారు. 2023 ఎన్నికల ముందు కాళేశ్వరం కూలిపోయిందని చెప్పుకొచ్చారు. అన్ని విషయాల్లో కాళేశ్వరం విఫలమైందని ఎన్డీఎస్ఏ రిపోర్ట్ ఇచ్చిందని పేర్కొన్నారు.కాళేశ్వరంపై శాసనసభలో చర్చించి సీబీఐ విచారణకు ఆదేశించామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తొమ్మిది నెలలైనా కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై తమ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రానికి తీర్మానం పంపిందని అన్నారు. కేసీఆర్, హరీశ్‌రావును జైల్లో వేయాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని కిషన్‌రెడ్డి ఆనాడు అనలేదా అని ప్రశ్నించారు. కానీ కేంద్ర ప్రభుత్వం దీనిపై నిర్లక్ష్యం వహించిందని ధ్వజమెత్తారు. అంతకుముందు సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ ఇప్పటి వరకూ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని నిలదీశారు. కాళేశ్వరం విచారణపై సీబీఐ ఎందుకు మౌనంగా ఉంది..? అని నిలదీశారు. తాము పదే పదే లేఖలు రాసినా ఎందుకు స్పందిచడం లేదు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరంపై లక్షకోట్లు ఖర్చుచేసి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వలేదని ధ్వజమెత్తారు.

దీనిని తాము వదిలేయలేక, దీనిపై ఖర్చు చేయలేక సాంకేతిక నిపుణులతో ఇక్కడికి వచ్చామని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ నిర్వహించిన సమావేశానికి అధికారులతో, సాంకేతిక నిపుణులతో చర్చించాలని నెల రోజుల ముందే ప్లాన్ చేశామని తెలిపారు. నిజాలు బయటపడతాయని తెలిసి నేడు హడావుడిగా కేసీఆర్ అండ్ కో ఓ మీటింగ్ పెట్టుకుందని.. అయినా మేం అనుమతులు ఇచ్చామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తెలివితో మాట్లాడుతున్నారో, తెలివిలేక మాట్లాడుతున్నారో తెలియట్లేదని ఎద్దేవా చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి ఈ ప్రాజెక్టుకు ప్రాణవాయువు అని ఉద్ఘాటించారు.

హరీశ్‌రావు నిక్కర్‌తో తిరక్కముందే ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉందని విమర్శించారు. ఎల్లంపల్లి నీటితోనే రాష్ట్రంలో అత్యధిక పంటలు పండించారని ప్రస్తావించారు. కాళేశ్వరంలో దోషులను వదిలేది లేదని హెచ్చరించారు.. దోషులను శిక్షించేందుకు అవసరమైన కార్యాచరణతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును కూడా ఊరికే వదలబోమని.. రిపేర్లు చేసి నీరు అందిస్తామని పేర్కొన్నారు.అయితే కేసీఆర్ హయాంలో చేసిన బండారం బయటపడుతుందని వాళ్లు ఈ రోజు మీటింగ్ పెట్టుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

సీబీఐ విచారణ జరుపుతారని బీజేపీ వాళ్ల కాళ్లు మొక్కించేందుకే హరీశ్‌రావు, వినోద్ రావు ఢిల్లీకి పోయారని విమర్శించారు. కాళేశ్వరంపై విచారణకు ఆదేశిస్తారని తెలిసి బీజేపీ నేతల కాళ్లు పట్టుకునేందుకు హరీశ్‌రావు ఢిల్లీకి పరుగెత్తారని విమర్శించారు. మీడియా బయటపెట్టినా వాళ్లు ఈ విషయంపై ఎలాంటి ప్రకటన ఎందుకు చేయలేదని నిలదీశారు. బీజేపీని అడ్డుపెట్టుకుని అవినీతి కేసుల నుంచి బయటపడతామంటే రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అవసరమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తామన్నారు. హరీశ్‌రావు ఢిల్లీ రహస్య పర్యటన మీడియా బయట పెట్టిందని తెలిపారు. హరీశ్‌రావు రహస్య పర్యటన వెనక మతలబు ఏంటో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఎవరెవరిని కలిశారో హరీశ్‌రావు బయటపెట్టాలని సవాల్ విసిరారు.

జడ్జిమెంట్ ప్రకటించకముందు వాదించడానికి వీలుండదని అన్నారు. మరి న్యాయవాదులను కలవడానికి వెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.గోదావరి జలాలతో ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయాలని 1975 లో జలగం వెంగళరావు ఆనాటి మహారాష్ట్ర సీఎంతో ఒప్పందం చేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ తర్వాత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో 2009లో రూ.38, 063 కోట్లతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును మొదలు పెట్టారని పేర్కొన్నారు.

ప్రాణహిత చేవెళ్లకు రూ.11,700 కోట్లు ఖర్చు చేశారని ప్రస్తావించారు. ప్రాణహిత చేవేళ్లతో ఆర్థిక, రాజకీయ ప్రయోజనం లేదని కెసీఆర్ రీడిజైనింగ్ పేరుతో పేరు, ఊరు అంచనాలు మార్చారని ఆగ్రహించారు. అంచనాలను రూ.1లక్షా 50 వేల కోట్లకు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. 2016లో మొదలుపెట్టిన మేడిగడ్డను 2019లో పూర్తిచేశామని ప్రారంభించారని తెలిపారు. ఇది అద్భుతమని భ్రమలు కల్పించి 2018 ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందారని మండిపడ్డారు.

2023లోనే మేడిగడ్డ కుప్పకూలిందని అన్నారు. అన్నిటినీ దాచిపెట్టి 2023 ఎన్నికల్లో ప్రయోజనం పొందాలనుకున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో సమస్యలు రాగానే 2023, నవంబర్ 1వ తేదీన ఎన్డీఎస్ఏ ప్రాథమిక రిపోర్ట్ కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఇచ్చిందని ప్రస్తావించారు. ఆ నివేదికను కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ దోపిడీపై పీసీ ఘోష్ కమిటీ సంపూర్ణ నివేదిక ఇచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# మురళీకృష్ణ బెండపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు





**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20 :**
సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు పట్టణంలో శ్రీనగర్ కాలనీ, శాంతినగర్ కాలనీ జంట వాసులకు మురళీకృష్ణ బెండపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది సునీత కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం. 9:30 గంటలకు మొదటిసారిగా క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సపానదేవ్, మెట్టు కుమార్ యాదవ్, ఎన్టీఆర్ యువసేన చైర్మన్ మాద్రి పృథ్వీరాజ్ ముదిరాజ్ ఇరువురి విచ్చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ మురళీకృష్ణ బెండపూడిచారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించి మొదటిసారిగా శ్రీనగర్ కాలనీ శాంతినగర్ కాలనీ జంట వాసులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. హైదరాబాద్‌లో పేరుగాంచిన యశోద హాస్పిటల్ (మలక్‌పేట్)కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు ఈ క్యాంప్‌లో పాల్గొని తమ సేవలను అందించారు, రానున్న రోజులలో మా ట్రస్టు ద్వారా ఉచిత వైద్య శిబిరాలు, క్యాన్సర్ అవగాహన శిబిరాలు, ఇందులో ముఖ్యంగా తల్లిదండ్రులు లేని పిల్లలకు, అనాధ పిల్లలకు, మధ్య తరగతి లో నివసిస్తున్న తల్లి తండ్రుల పిల్లలకు మా మురళీకృష్ణ బెండపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్యను అందిస్తాము, మా కుటుంబం ఫైనాన్స్ గా బాగాఉండేది అనుకోకుండా మా నాన్న చనిపోవడంతో మేమంతా రోడ్డు మీద పడ్డాము మా అమ్మ కష్టపడి మమ్మల్ని చదివిపించి ఈ స్థితికి తీసుకొచ్చింది నేను ఇప్పుడు హైకోర్టు ప్రముఖ న్యాయ వదిగా వృత్తి చేస్తున్నాను, అప్పుడే అనుకున్నాను నా లాంటి వాళ్ళు ప్రపంచంలో చాలా మంది ఉంటారు వీరికి మంచి విద్యను అందించాలని అనుకున్నాను, ఎంత ఆస్తి ఉన్నా ఆస్తి కరిగిపోతుంది అది మంచి విద్య ఉంటే ఎక్కడికి పోదు మన తోటి ఉంటుంది మనం మంచి ఉన్నత స్థాయిలో ఉంటాము అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా విజయవంతంగా చేసిన నా మిత్రులకు ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు నరసింహారెడ్డి, కార్మిక నాయకుడు నర్రా బిక్షపతి పటేల్, కుంచాల గౌతమ్, సారా శ్రీనివాస్, లంక మహేష్, రఘువీర్, భాషిత్, అతియా సుల్తానా, రవీందర్ గోస్వామి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవ సేవ...

## రావూస్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ




**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20 :**
రోజు రోజుకి ఎండల ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో నిత్యం పలు పనులకని, శుభకార్యాలకని, ఆఫీసులకని ప్రయాణించే ప్రజలకు, తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మానవసేవే మాధవసేవ అంటూ సోమవారం ఇస్నాపూర్ ఎక్స్ రోడ్ లో రావుస్ స్కూల్ యాజమాన్యం, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రయాణికులకు చల్లని మజ్జిగను అందించి ఎండ తాకిడి నుండి వారికి కాస్త ఉపశమనం కల్పించారు. బస్సుల కోసం ఎదురు చూస్తూ నిలుచున్న ప్రయాణికులకు, ఉద్యోగులకు, మహిళలకు స్కూల్ సిబ్బంది మజ్జిగను అందించి సామాజిక సేవలో పాల్గొన్నారు. ఎండలో నిల్చున తమకు చల్లని మజ్జిగ అందించడంతో పలువురు మహిళలు, అమ్మమ్మలు “మీ కడుపు చల్లగా ఉండా” అంటూ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావుస్ స్కూల్ స్టేట్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, స్కూల్ ప్రిన్సిపాల్ అపూర్వ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫసల్‌వాదిలో వైభవంగా మహమ్మేరు దేవాలయ ఆద్యశిలాస్థాపనోత్సవం

## పూజా కార్యక్రమాలలో పాల్గొన్న నీలం మధు



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20 :**
సంగారెడ్డి నియోజకవర్గం ఫసల్‌వాది లోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ప్రాంగణం నేడు ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని, పీఠాధిపతులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి దివ్య పర్యవేక్షణలో అత్యంత అరుదైన 'మహమ్మేరు దేవాలయ' నిర్మాణానికి ఆద్యశిలాస్థాపనోత్సవం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్న ఈ ఉత్సవాలు వేద మంత్రోచ్చారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం 8:01 గంటలకు గణపతి పూజ మరియు గురుపూజతో ఉత్సవాలు అంకురార్పణ జరుపుకున్నాయి. అనంతరం భక్తులందరూ కలిసి సామూహికంగా నిర్వహించిన శతావర్తన హనుమాన్ చాలీసా పారాయణంతో ఆ ప్రాంతమంతా భక్తి భావాన్ని నింపింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుణ్యాహవాచనం, వాస్తుపూజ, నవకుంభ ఆవాహనము, పంచశిలా సంస్కారం మరియు అఘోర హోమం వంటి క్రతువులను వేద పండితులు శాస్త్రీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర సిద్ధాంతి మాట్లాడుతూ, భూమి పూజ నుండి శిఖర ప్రతిష్ఠ వరకు అత్యంత కచ్చితమైన ధర్మశాస్త్ర ప్రమాణాలతో ఈ దేవాలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆద్యశిలలపై భక్తులు స్వయంగా బీజాక్షరాలు లిఖించడం ద్వారా వారి వంశాభివృద్ధి జరుగుతుందని, పంచ మహాపాపాలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆయన ఆకాంక్షించారు. సాయంత్రం వేళల్లో అమ్మవారి గర్భాలయ ప్రవేశం, ఆద్యశిలాస్థాపన (పంచశిలేష్టికాన్యాసం) వంటి ప్రధాన ఘట్టాలు జరగనున్నాయి. ఈ చారిత్రాత్మక నిర్మాణానికి దేవాలయ స్థపతులు జి. సుబ్రహ్మణ్యం, ఎస్. సెంథిల్ హేమంతాచార్యులు తమ నైపుణ్యాన్ని అందిస్తున్నారు. ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొంటున్న నీలం మధు కు ఆలయ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ మహత్తర కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన భక్తుల కోసం నిర్వాహకులు అన్నప్రసాద వితరణ తీర్థప్రసాదాల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పరిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 20, మహబూబాబాద్ ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం ఉప్పరిగూడెం గ్రామంలో రైతులకు ఉపయోగకరంగా నిలిచే ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ పంటలను మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా నేరుగా విక్రయించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ధాన్యానికి సరైన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటామని, కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కోకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిస్తూ, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లికంటి సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, గొపతండ సర్పంచ్ బిక్కు నాయక్, సర్పంచ్ శివ తదితర ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయకపోతే

# ముకుమ్మడిగా రాజీనామా చేస్తాం

## కొడిచెర్ల తండా గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యుల వెల్లడి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, షాద్నగర్ :**
కొత్తూరు మండల పరిధిలోని కోడిచెర్ల తండా గ్రామ పంచాయతీలో జరుగుతున్న పంచాయతీ కార్యదర్శి వ్యవహారం రోజు రోజుకు కొత్త పుంతలు తొక్కుతుంది. ఈ క్రమంలో డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో వార్డ్ సభ్యులతో కలిసి సోమవారం నాడు రంగారెడ్డి కలెకరెట్ ప్రజావాణి లో పంచాయతీ కార్యదర్శి గుడాల మౌనిక పై ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ ఏర్పడ్డాక దాదాపు 7 సంవత్సరాల నుండి కొడిచెర్ల తండాకు పంచాయతీ కార్యదర్శి గా కొనసాగుతున్నారు. పలు సార్లు కార్యదర్శి పై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి ఎలాంటి ఫలితం లేదు. డిప్యూటీ సర్పంచ్ వర్గం మరియు సర్పంచ్ వర్గాల మధ్య విభేదాలు సృష్టిస్తూ చాడీలు చెప్తు సర్పంచ్ వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, సాధారణ బాడీ మీటింగులలో తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందిన ఫైళ్లపై సర్పంచ్ తో సంతకాలు పెట్టించకుండా ఇరు వర్గాల మధ్య చిచ్చు పెడ్తున్నారని, వార్డు సభ్యులతో వాదించడం జరుతుందని వార్డు సభ్యులు తమ గోడును కలెక్టర్ కి వినిపించారు. ఇప్పటికి అంగన్వాడీ భవనం, డ్వాక్రా భవనమ్, ప్రభుత్వ భూమి 260 సర్వే నంబర్ ఫెన్సింగ్ పనులు ఏకగ్రీవ తీర్మానం పొందిన కూడా ఫైళ్లు తన దగరే పెట్టుకొని సర్పంచ్ సంతకం పెట్టలేదని మరియు సర్పంచ్ వర్గానికి సంబందించిన పనులకు మాత్రం ఎప్పటికి అప్పుడు తీర్మానాలు ఇస్తూ సహకరిస్తున్నారు. ఒక ప్రభుత్వ అధికారి అయి ఉండి ఒక వర్గానికి అనుకూలంగా ఉంటున్నారని పంచాయతీ కార్యదర్శి బదిలీ అయితే మా గ్రామ పంచాయతీలో ఎటువంటి ఘర్షణ వాతావరణానికి తావు ఉండదని స్వప్న రాందాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికి పంచాయతీ కార్యదర్శని బదిలీ చేయాలనీ పంచాయతీ కార్యదర్శిని పై అధికారులను ఎంపీఓ, ఎంపీడీఓ, డి ఎల్ పి ఓ, డి పి ఓ గార్లకు పలూసార్లు పిర్యాధులు చేసినప్పటికి ఎలాంటి ఫలితం లేకపోలేదు. చివరి ప్రయత్నంగా ఈరోజు కలెక్టర్ గారికి పిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికి బదిలీ చేయకుంటే మాత్రం, 5గురు వార్డు సభ్యులు సంతోష్ నాయక్, వినోద్ నాయక్,లలిత భాస్కర్ నాయక్,స్వప్న రాందాస్ నాయక్, బిచ్య నాయక్ తమ వార్డు సభ్యుల పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.


To
The District Collector Officer ( )
Ranga Reddy District, Telangana

CC:
The District Collector, Ranga Reddy District
The MPDO, Kothur Mandal

Subject: Complaint regarding forgery of stamp and signature on note files, misuse of Digital Token, illegal withdrawal of funds, and request for transfer of Panchayat Secretary – Kodicherla Tanda GP

Respected Sir/Madam,

We, the undersigned Ward Members and villagers of Kodicherla Tanda Gram Panchayat, Kothur Mandal, Ranga Reddy District (PIN: 509228), are submitting this complaint in support of the Upa-Sarpanch, Smt. Khetavath Swapna, regarding serious financial and administrative irregularities.

It is brought to your notice that the Sarpanch and Panchayat Secretary, Smt. Gudala Mounika, have been carrying out financial transactions without the knowledge or consent of the Upa-Sarpanch. The following serious irregularities have been observed:

1. The Digital Token of the Upa-Sarpanch is illegally kept in the custody of the Panchayat Secretary and is being used without her knowledge or authorization.
2. Forgery and unauthorized use of the Upa-Sarpanch's official stamp and signature on Note Files without her knowledge or consent.
3. Several transactions amounting to more than ₹1,00,000 have been carried out in the last one month without any discussion, approval, or information to the Upa-Sarpanch or ward members.
4. Note files are being prepared without transparency or proper procedure.

These actions clearly amount to:
- Misuse of official digital credentials
- Forgery of stamp and signature on Note Files
- Violation of Panchayat procedures
- Misappropriation of public funds

Further, it is submitted that the Panchayat Secretary, Smt. Gudala Mounika, has been working in the same Gram Panchayat for the past 7 years continuously. Due to her prolonged stay and local influence:

- She is creating misunderstandings and conflicts between Ward Members and the Sarpanch.
- The unity and smooth functioning of the Gram Panchayat are being disturbed.
- Administrative transparency and coordination are adversely affected.

Therefore, we request you to kindly

DPO
Pl. examine & take nec. action under intimation to the complainant




**సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్**
కార్యదర్శి బదిలీ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారు. గ్రామ పంచాయతీ లో జరుగుతున్న వ్యవహారాలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంతోష్ నాయక్,వినోద్ నాయక్, లలిత భాస్కర్ నాయక్, బిచ్య నాయక్ తదితరులు పాల్గొనారు.

# వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, సిద్దిపేట జిల్లా:**
వర్గల్ మండల కేంద్రంలో మహాత్మ బసవేశ్వర విగ్రహం వద్ద వీరశైవ లింగాయత్సమాజం ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాయత్ అధ్యక్షుడు ఇమ్మడి లింగప్ప మాట్లాడుతూ మాత్మ బసవేశ్వరుడు కులమతాలకు అతీతంగా సమ సమాజం నిర్మించాలని ఖాయమే కైలాసం అంటూ కష్టాన్ని నమ్ముకుంటూ సహజ జీవనం కొనసాగిస్తూ కుల మతాలకు అతీతంగా నడవాలని మానవాళి కొనసాగితే కుల మత విభేదాలకు తావుండదని అందుకు బసవేశ్వరుడు ఎంతో కృషి చేశాడని అతన్ని స్మరించుకుంటూ అతను చెప్పిన ఎన్నో జీవీఎస్ జీవిత సత్యాలను గుర్తించి మనుషులందరూ ఆచరిస్తే గనక సమ సమాజం నిర్మాణం బాగుంటుందని ఎనిమిది వందల తొంబై మూడు వ జన్మదిన జయంతి ఉత్సవాలను ఈ విధంగా ఇప్పుడు మనుషులు గుర్తించి గ్రామ గ్రామాన బసవ జయంతి చేయడం ఆనందదాయకమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరి బాపురాజ్, ఇమ్మడి నాగప్ప, యజ్ఞం కిరణ్, ఇమ్మడి చంద్రప్ప యజ్ఞం సోమప్ప ఇమ్మడి సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

# సిడిఎంఏ టి.కె.శ్రీదేవి ని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ సోమవారం రోజు కమిషనర్ ఓ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) శ్రీమతి టి.కె.శ్రీదేవి (ఐఏఎస్)ని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్నీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి సిడిఎంఏ తమ సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరనైనది తదుపరి డిటిసిపి ని కలిసి ఆలేరు మున్సిపాలిటీకి టౌన్ ప్లానింగ్ అధికారి ని కోటాయించవలసినదిగా కోరడమైనది. అనంతరం ఇ.ఎన్.సి ని కలిసి ఆలేరు మున్సిపాలిటీ కి ఎఇ ని కెటాయించడంతో పాటు 15 కోట్ల నగర అభివృద్ధి నిధుల పనులు మరియు 15 కోట్లు టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు సహకరించ వలసినదిగా కోరడం జరిగింది.

## సింగరేణి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు బాలికలకు) కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 27 వ తారీఖు నుండి 21 మే.2026 వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ నిర్వహించబడునని, ఆసక్తి కలిగిన పిల్లలు (బాలురు బాలికలు) 27 ఏప్రిల్. 2025, సోమవారం సాయంత్రం 5.00 గంటలకు ప్రకాశం స్టేడియం నందు ప్రారంభం అయ్యే సమ్మర్ కోచింగ్ క్యాంప్ కి హాజరు అయి తమ పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి..కిరణ్ కుమార్ పత్రికా ప్రకటనలో భాగముగా తెలిపారు. ఈ క్రింద తెలిపిన సమయాలలో తేదీ: 27 ఏప్రిల్ 2026 నుండి 21 మే.2026 వరకు ఆయా వేదికలలో జరుగునని తెలియజేయడమయినది. పైన తెలిపిన ఆటలలో ఆసక్తి గల ఉద్యోగుల పిల్లలు ఆయా వేదికలలో, పైన తెలిపిన తేదీలు సమయాలలో పాల్గొని, క్రీడలలో నైపుణ్యం సంపాధించి ఈ వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవలసినదిగా కొరడమైనది.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ హరిత ఆదేశం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హరిత, రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు పాల్గొని అర్జిదారుల దరఖాస్తులు స్వీకరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ, ఇంటర్నెట్ సేవలు, బోర్‌వెల్ విద్యుత్ సౌకర్యం, విద్యుత్ జంపర్ మరమ్మత్తు, అదనపు తరగతి గదుల మంజూరీకి సంబంధించి మొత్తం 8 దరఖాస్తులు స్వీకరించారు.

## వరి కోత మిషన్ దగ్ధం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, భద్రాద్రి కొత్తగూడెం :**
చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ముదిండి. వెంకట్రామరాజు (రాంపండు) కు చెందిన వరి కోత మిషన్ కుర్నపల్లిలో సోమవారం ఉదయం 9:30 గంటల సమయంలో ఓ రైతు వరి కోత కోస్తుండగా ఒక్కసారిగా కోత మిషన్ లో మంటలు వ్యాపించాయి. గమనించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తమయ్యాడు. షార్ట్ సర్క్యూట్ వల్లే మిషన్ దగ్ధమైందని సుమారుగా నాలుగు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని కోత మిషన్ యజమాని రాంపండు తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల తహసిల్దార్ వల్లపు ప్రదీప్ కుమార్, గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, ఉప సర్పంచ్ కళ్యాణి, వార్డు సభ్యులు కలకుంట్ల కళ్యాణి రాజు, ముసలోజు ఉమారాణి, డొంకన శైలజ భాస్కర్, ఎర్ర మల్లేశ, వడ్లకొండ మధు, తుంగ అక్షయ్, తుంగ సతీష్, బల్ల హరీష్, కట్కం ప్రశాంత్, నాయకులు బొద్దుల వెంకటేశం, కలకుంట్ల పోచయ్య, కటకం వెంకటేష్, మిట్ట శ్రీను, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఉపసర్పంచ్ ఇరుగదిండ్ల వెంకటేష్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామ సమీపంలో సోమవారం రోజు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉప సర్పంచ్ ఇరగదిండ్ల వెంకటేష్ ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు విగ్నేష్ రేణుక మహిళా అధ్యక్షురాలు సంపూర్ణ లక్ష్మి జ్యోతి ఆమని తదితరులున్నారు.

## చల్లూరు అక్రమ క్రషర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలంలోని చల్లూరు గుట్టలల్లో 322 సర్వే నెంబర్లలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ తో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించి అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సట్టు తిరుమలేష్, కర్రె వెంకటయ్య తో పాటు నియోజకవర్గ నాయకులు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండానే అధికార దాహంతో కొంతమంది నాయకులు పకృతి సంపదని కొల్లగొడుతూ కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. రేయింబవళ్లు అక్రమ బ్లాస్టింగ్ పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్న చప్పుళ్ళకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని గుప్పు గుప్పుమని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ మైనింగ్ దందా వెనక ఇంత పెద్దోళ్ళు ఉన్న ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలించి కోట్ల రూపాయల సొమ్ము చేసుకున్నారని, ఈ విషయం పై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఆధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, నాయకులు గుంటి కృష్ణ, ఎర్రగోకుల జస్వంత్, నాగిర్తి గోపిరెడ్డి, బొంగోని ఉప్పలయ్య గౌడ్,



రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, గోపగాని రామిండ్ల నరేందర్, యమ్మ భాస్కర్, ఎడ్ల నరేష్ రెడ్డి, చెరుకు కనకయ్య, సోమలింగం గుప్తా, మేక వెంకటేశ్వర్ రెడ్డి, పులి చంద్రమౌళి, వరుణ్ రమేష్, యమ్మ ఎల్లయ్య, తుంగ అక్షయ్ కుమార్, తుంగ వేణు, జాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ లైన్‌కు షాక్.. న్యూడెమోక్రసీలో భారీ చేరికలు



**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 20, మహబూబాబాద్ ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లాలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు రాజీనామా చేసి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అశోకన్న వర్గంలో చేరారు. సోమవారం మహబూబాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు పార్టీ కండువాలు కప్పుకుని చేరికయ్యాయి. ఈ సందర్భంగా అశోకన్న మాట్లాడుతూ, చంద్ర పుల్లారెడ్డి స్ఫూర్తితో సాగుతున్న పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. భూమి, భుక్తి, విముక్తి కోసం పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. చేరిన నాయకులు సట్ల యాకన్న, జాటోత్ బిక్షపతి మాట్లాడుతూ, మాస్ లైన్ సిద్ధాంతాలతో అసంతృప్తి కారణంగా న్యూడెమోక్రసీ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నాయకురాలు కవితతో పాటు పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


## గీత కార్మికుల సమస్యలపై ఆగ్రహం...ప్రభుత్వ హామీలు వెంటనే అమలు చేయాలి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, మహబూబాబాద్ ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన కల్లుగీత కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అనేక సార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో తాటి చెట్లు ఎక్కి జీవనం సాగిస్తున్న గీత కార్మికులకు సరైన రక్షణ లేకపోవడం, ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటం తీవ్ర అన్యాయమని అన్నారు. వృద్ధాప్య పెన్షన్‌ను రూ. 4 వేలకు పెంచడం, ఎక్స్‌గ్రేషియాను రూ. 10 లక్షలకు ఇవ్వడం, తాటి ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించడం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే తాటి ఈత, నీరా ఉత్పత్తులను ప్రోత్సహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రతి గ్రామానికి భూమి కేటాయించి తాటి వనాలు అభివృద్ధి చేయాలని సూచించారు. గీత కార్మికుల సంక్షేమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గౌని వెంకన్న, జిల్లా కార్యదర్శి యమగాని వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు మోడం వెంకటేశ్వర్లు, రెడ్డిమల్ల శ్రీనివాస్, మండల కార్యదర్శి గాదె నాగేశ్వరరావు, గోపగాని లక్ష్మీనారాయణ, బోయినపల్లి శ్రీనివాస్, నరేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సీట్లు సాధించిన విద్యార్థినులకు బహుమతులు

**- ఎ.సి.ఎం.ఓ పూర్కా ఉద్దవ్ - వాంకిడిలో వీడ్కోలు సమావేశం**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం చౌపాన్‌గూడ గిరిజన సంక్షేమ శాఖ శాటిలైట్ సెంటర్ పాఠశాలలో సోమవారం 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ సి ఎం ఓ పూర్కా ఉద్దవ్ పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన, మంచి పాఠశాలను ఎంచుకొని శ్రద్ధగా చదివి భవిష్యత్తు బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వేసవిలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ పాఠశాల నుండి గురుకుల పాఠశాలకు సీటు సాధించిన లింగేశ్వరి, మహేశ్వరి విద్యార్థినులను అభినందించి బహుమతులు అందజేశారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు కోర్వెత మనోహర్, ఉపాధ్యాయుడు పి.పవన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ ఫోర్ట్‌నైట్

### పర్యావరణ చైతన్యానికి జిల్లా కలెక్టర్ పిలుపు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ ఫోర్ట్‌నైట్ కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.హరిత సోమవారం కలెక్టరేట్‌లో గోడ పత్రికలను ఆవిష్కరించారు. జాతీయ హరిత దళం రీజనల్ ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్, జిల్లా సమన్వయకర్త కటకం మధుకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనెల 15 నుండి 30 వరకు జరిగే ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. భూమి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, నేల పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, సేంద్రియ ఎరువుల వాడకం వంటి చర్యల ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని స్పష్టం చేశారు. విద్యార్థులు, యువతలో పర్యావరణ స్పృహ పెంచడమే లక్ష్యమని, సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లా పాలనాధికారికి సింగరేణి రిటైర్డ్ కార్మికుల 9 డిమాండ్లు వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ హరితకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. సుమారు 45 వేల మంది రిటైర్డ్ కార్మికులకు కనీసం రూ. 10,000 పెన్షన్, డీఏ పెంపు, గృహ స్థలాలు, ఆరోగ్య ఖర్చుల భారం సంస్థ భరించాలనే 9 డిమాండ్లు ఉంచారు. సమస్యలను కేంద్ర బొగ్గు శాఖకు పంపాలని కోరారు. కార్యక్రమంలో బూడిది గోపాలకృష్ణ, గుర్రం గంగయ్య పాల్గొన్నారు

# గోవిందపూర్‌లో భారీ అగ్ని ప్రమాదం...ఇల్లు పూర్తిగా దగ్ధం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని గోవిందపూర్‌లో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. చన్కపూర్ గౌరుబాయి ఇల్లు మంటల్లో పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న సామగ్రి మొత్తం కాలిపోయి భారీ నష్టం సంభవించింది. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. స్థానికులు మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. ఘటనపై అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. బాధిత కుటుంబానికి సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**రైతుకు మద్దతు ధర కల్పించడమే ప్రధాన లక్ష్యం**
**దళారుల ఉచ్చులో పడి.. రైతులు ఆర్థికంగా నష్టపోవద్దు.**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవడమే ప్రధాన లక్ష్యమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలపరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఎవరణలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు సరైన ధర కల్పించాలనే ఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలో రెండు కేంద్రాల ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. రైతులు తమ పంటను దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. నియోజకవర్గంలోని రైతుల ఇబ్బందులను గమనించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ కేంద్రాలను మంజూరు చేయించామని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా తూకం, నగదు చెల్లింపుల విషయంలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ నియోజకవర్గ రైతాంగానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తహసీల్దార్ శిరీష, ఆర్ఐ కృష్ణ, హరీష్, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, స్థానికులు రాంబాబు, లక్ష్మణ్, కళ్యాణి, పాషా, తహసీల్దార్, చింటూ, నూనావత్ గోవిందు, మిర్యాల రాము, ప్రసాద్, మాధవరావు



తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజా వినతులకు ప్రాధాన్యం

### తక్షణ పరిష్కారానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
ఐ డి ఓ సి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్‌తో కలిసి ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వెంటనే పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఫిర్యాదులోని మూల సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ వినతులను పూర్తి వివరాలతో పాటు అవసరమైన ఆధార పత్రాలతో సమర్పిస్తే పరిష్కార ప్రక్రియ వేగవంతమవుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి ఫిర్యాదుకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. పాల్వంచకు చెందిన మంగళగిరి నాగమ్మ (తండ్రి: బుచ్చమ్మ)



తమకు సర్వే నెంబర్ 817/36లో భూమి ఉన్నదని, అయితే భూభారతి ఆన్‌లైన్‌లో అది నిషేధిత భూమిగా చూపబడుతోందని తెలిపారు. సమస్యను పరిష్కరించి నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని కోరారు. ఈ దరఖాస్తును కలెక్టర్ ధరణి అధికారులకు పంపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ శివారులో నివాసముంటున్న గుగులోత్ రాందాస్ (తండ్రి: సోమ్లా) తమకు ఉన్న పట్టా భూమిలో చేపల చెరువు నిర్మాణం కోసం మత్స్యశాఖ పథకం కింద ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం జిల్లా మత్స్యశాఖ అధికారికి పంపించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటిసి భద్రాచలం పేపర్ బోర్డ్స్ వద్ద ఉధృతమైన ఐఎన్టీయూసీ నిరసన

**14వ ఎల్టిజే జాప్యంపై కార్మికుల తీవ్ర ఆగ్రహం**
**ఎండను సైతం లెక్క చేయక నిర్విరామంగా 8 గంటల పాటు ధర్నా**
**కార్మిక నినాదాలతో మార్మోగిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్**




**హైదరాబాద్ ఫల్స్ న్యూస్, ఏప్రిల్ 20, భద్రాద్రి జిల్లా ప్రతినిది :**
బూర్గంపహాడ్ మండల పరిధిలో సారపాక గ్రామంలో గల భద్రాచలం పేపర్ బోర్డ్స్ (ఐటిసి) యూనిట్ వద్ద ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు ఆధ్వర్యంలో కార్మికులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. 14వ ఎల్ టి ఏ అమలులో యాజమాన్యం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ సోమవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులు ప్రదర్శిస్తూ. నినాదాలు చేస్తూ అడ్మిన్ బ్లాక్ ముందు కార్మికులు బైఠాయించారు. ఈ నిరసన కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు శ్రీ గోనే రామారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ యారం పిచ్చి రెడ్డి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమ లాభాల్లో నడుస్తున్నప్పటికీ, కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. మ్యాన్ పవర్ తగ్గించి పని భారాన్ని పెంచాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**ఈ సందర్భంగా గుర్తింపు సంఘాన్ని కూడా హెచ్చరిస్తున్నాం !**
వేతన ఒప్పందంపై ఎన్నో ఆశలతో ఉన్న కార్మికులను ఇంకా మోసగించకండి. గతంలో అపోజిషన్గా ఉండి ప్యాకేజ్ సాధనకై గొంతెత్తి అరిసిన సందర్భాలను గుర్తు చేసుకోండి! అర్ధనగ్న ప్రదర్శనలతో ఒక్క మాన్ పవర్ కూడా తీయకూడదన్న కార్మికుల ఆవేదన అర్థం




చేసుకోండి! నూతన కోటర్స్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయండి! రిటైర్డ్, వైద్యం, విద్య, బదిలీ కార్మికుల పర్మనెంట్, శ్రీరామనవమికి పేయిడ్ హాలిడే, జాబ్ క్యాలెండర్, డిపార్ట్మెంట్ గ్రేడ్లకై వేచి ఉన్న, తపిస్తున్న కార్మికులను దృష్టిలో పెట్టుకొని 22,000/- తగ్గకుండా వేతన ఒప్పందం పూర్తి చేయండి. అలాగే పరిశ్రమ 50 సం॥రాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతి కార్మికునికి పది గ్రాముల గోల్డ్ కాయిన్ బహుమతిగా ఇప్పించండి. మీకు ప్రతికూల పరిస్థితులు ఉంటే రండి కార్మికుల్లో కలవండి కార్మికులను న్యాయం చేసే భాగంలో మాతో కలవండి మీకు పూర్తి సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఆఫీస్ బేరర్స్ నాయకులు కార్యకర్తలు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరా త్వరలో పునరుద్ధరణ

### : మున్సిపల్ చైర్‌పర్సన్ కొండేటి రాజకుమారి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, మహబూబాబాద్ ప్రతినిధి:**
వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా మంచినీటి సరఫరా కొనసాగించేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ కొండేటి రాజకుమారి తెలిపారు. వైస్ చైర్‌పర్సన్ మాదా లావణ్య శ్రీనివాస్‌తో కలిసి సోమవారం పరిస్థితిని సమీక్షించారు. డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని బతుకమ్మ చెరువు వద్ద రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న మినీ ట్యాంక్ బండ్ పనుల సందర్భంగా చెరువు తూము పునర్నిర్మాణం చేపట్టారు. ఈ పనులలో భాగంగా సుభాష్ స్ట్రీట్, పంపుబాయి తండా, ఎస్సీ-బీసీ కాలనీ, రాజు తండాలకు వెళ్లే ప్రధాన మంచినీటి పైప్‌లైన్ దెబ్బతినడంతో గత మూడు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, ప్రభావిత ప్రాంతాలకు తాత్కాలికంగా మున్సిపల్ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.



పనులు జరుగుతున్న ప్రదేశాన్ని స్వయంగా సందర్శించిన చైర్‌పర్సన్ కొండేటి రాజకుమారి, వైస్ చైర్‌పర్సన్ మాదా లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ, దెబ్బతిన్న పైప్‌లైన్ మరమ్మతులను ఈరోజు సాయంత్రం నాటికి పూర్తిచేసి సాధారణ నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# 9 నెలల తర్వాత సిఆర్‌టి.లకు కంటిన్యూవేషన్ ఆర్డర్లు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిఆర్‌టి.ల సమస్యలకు పరిష్కారం లభించింది. జిల్లాలో 460 సాంక్షన్ పోస్టుల్లో 426 మందికే కంటిన్యూవేషన్ ఆర్డర్లు ఉండగా, మిగిలిన 34 మంది సిఆర్‌టి.లు గత 9 నెలలుగా వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో కంటిన్యూవేషన్ ఆర్డర్లు, బడ్జెట్ ఆలస్యం కావడం వల్ల సమస్యలు కొనసాగుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించాలని జిల్లా స్థాయి సిఆర్‌టి. సంఘం, గిరిజన ఉపాధ్యాయుల సంఘం నాయకత్వం అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. ఈ మేరకు ఉన్నతాధికారులతో చర్చలు జరిపి, కంటిన్యూవేషన్ ఆర్డర్లు జారీ చేయించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వం తాజాగా ఆర్డర్లు జారీ చేయడంతో 34 మంది సిఆర్‌టి.లకు ఉపశమనం లభించింది. సమస్య పరిష్కారానికి సహకరించిన అధికారులకు, సంఘ నాయకత్వానికి సిఆర్‌టి.లు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఆసుపత్రిలో చలివేంద్రం ప్రారంభం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో సోమవారం కలెక్టర్ హరిత చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వేసవి తీవ్రత దృష్ట్యా ఆసుపత్రికి వచ్చే రోగులు, సందర్శకులకు శుద్ధజలం అందించాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లోనూ చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను నిర్దేశించారు.కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఆక్రమిత భూములకు నష్టపరిహారమా..?



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, భద్రాద్రి కొత్తగూడెం :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలోని తుడుందెబ్బ కార్యాలయంలో వాసం ముసలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాయం. సత్యనారాయణ మాట్లాడుతూ. సీతమ్మ సాగర్ కరకట్ట నిర్మాణంలో భూములను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం కొంత బడ్జెట్ కేటాయించిందని వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంతమని తెలిసినప్పటికీ చర్ల, దుమ్ముగూడెం మండలాలలోని ప్రభుత్వ భూములను ఆక్రమించిన గిరిజనేతరులకు నష్టపరిహారం చెల్లించేందుకు అదికారులు ప్రతిపాదనలు పంపారని ఆరోపించారు. గతంలో ఇక్కడ తహసీల్దార్ గా పనిచేసిన శ్రీనివాస్ జిపి పల్లి, వీరాపురం, చింతకుంట, మొగళ్లపల్లి, కొత్తపల్లి గ్రామాల పరిదిలోని ప్రభుత్వ భూములను సర్వేచేసి బోర్డులను ఏర్పాటు చేసారని తెలిపారు. ఇటువంటి భూములకు ఆక్రమించిన గిరిజనేతరులకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. షెడ్యూల్డ్ ఏరియా 1/59, 1/70, పిసా చట్టాలు రెవిన్యూ అదికారులు మరచిపోయా అని నిలదీశారు. సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ లను తప్పుదోవ పట్టించి అక్రమాలకు పాల్పడుతున్న అదికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఒక కమిటీని ఏర్పాటు చేసి గతంలో రెండు దఫాలుగా మంజూరయిన నష్టపరిహారంపై కూడా విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పూనెం వరప్రసాద్, మడప అనిల్ కుమార్, ఇర్ప ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో ఊరికి వెళ్తున్నారా... జరభద్రం!

**వేసవి కాలంలో చెరువులు, కుంటల వద్ద ఈతకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి**
**రానున్న 2-3 రోజులలో ఎండ తీవ్రత అధికం - జాగ్రత్తలు పాటించాలి**
**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20,సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
వేసవి సెలవుల దృష్ట్యా పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో చాలామంది తమ సొంత గ్రామాలకు లేదా ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకుని దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున, ఊరికి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. వేసవి సెలవుల్లో పిల్లలు చెరువులు, కుంటలు వంటి లోతట్టు ప్రాంతాలకు ఈతకు వెళ్లే సందర్భంలో లోతైన ప్రాంతాలు, తెలియని ప్రదేశాలు ప్రమాదకరమని, తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రానున్న రెండు నుంచి మూడు రోజులలో రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో ప్రయాణాలు చేయకూడదని అన్నారు.


**వేసవి కాలంలో పాటించవలసిన జాగ్రత్తలు - జిల్లా పోలీసుల సూచనలు:**
-ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం మంచిది.
-ఊరికి వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి.
-ద్విచక్ర వాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలి; రోడ్డుపై నిలపరాదు.
-విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు.
-బయట పార్క్ చేసే వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ కూడా వేయాలి.
-ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం.
-సీసీ కెమెరాలను ఇంటర్నెట్‌కు అనుసంధానం చేస్తే మొబైల్ ద్వారా ఎక్కడి నుంచైనా ఇంటిని పర్యవేక్షించవచ్చు.
-తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు ప్రజలు సహకరించాలి. సమీప పోలీస్ స్టేషన్ అధికారులు, ఇతర అధికారుల ఫోన్ నంబర్లు సెల్ ఫోన్‌లో సేవ్ చేసుకోవాలి.
-అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల గురించి డయల్



100 లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలి.
-సుదూర ప్రాంతాలకు వెళ్తున్నప్పుడు సమీప పోలీస్ స్టేషన్‌లో మీ వివరాలు నమోదు చేయడం మంచిది.
-ప్రయాణాల్లో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలి.
-చెరువులు, కుంటలలో ఈతకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి; తెలియని ప్రదేశాల్లో ఈతకు వెళ్లకపోవడం మంచిది.
-ఎండ తీవ్రత అధికంగా ఉండే మధ్యాహ్న సమయంలో ప్రయాణాలు వాయిదా వేసుకోవడం ఉత్తమం.

# శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో 'చలివేంద్రం' ఏర్పాటు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** స్వచ్ఛంద సంస్థల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ సీహెచ్ మురళీకృష్ణ అన్నారు. సోమవారం భువనగిరి కొత్త బస్టాండ్ ఆవరణలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "చలివేంద్రం" ను ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణ, స్థానిక కౌన్సిలర్ శ్రీలత తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మురళీకృష్ణ, కౌన్సిలర్ శ్రీలత లు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి భువనగిరి సభ్యులు గత కొన్ని ఏళ్లుగా భువనగిరి బస్టాండ్ లో వేసవిలో చలివేంద్రంను ఏర్పాటు చేసి ప్రయాణికుల దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు. ఈ చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు సోమ కృష్ణమూర్తి, కస్తూరి లక్ష్మీనారాయణ, సోమ సరస్వతి, వంగపల్లి అంజయ్య స్వామి, కుక్కడపు చంద్రశేఖర్, చింతపండు రాజు, పసుపు నూరి వాణి, బుస్సా కృష్ణవేణి, గట్టు రమాదేవి, సామాజిక కార్యకర్తలు కొడారి వెంకటేష్, మాటూరి బాలేశ్వర్, జంపాల అంజయ్య, యాదగిరిగుట్ట డిపో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది వెంకటయ్య , శ్రీధర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# కవితక్క నూతన రాజకీయ ప్రస్థానం విజయవంతం కావాలి

**మహేశ్వరం శివగంగా క్షేత్రంలో ఘనంగా ప్రత్యేక పూజలు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ ఆడబిడ్డ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈనెల 25వ తేదీన మేడ్చల్ వేదికగా ప్రకటించబోయే నూతన రాజకీయ పార్టీ ప్రజాదరణ పొంది, ప్రజల ఆశీస్సులతో విజయపథంలో సాగాలని కోరుతూ మహేశ్వర నియోజకవర్గ కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ?తెలంగాణ జాగృతి యువజన నాయకుడు కర్నాటి చంద్రకాంత్ ఆధ్వర్యంలో స్థానిక ప్రసిద్ధ శివగంగా దేవాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల వరలక్ష్మి, కోల శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ తాండ్ర శ్రీనివాస్ తో కలిసి తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కవితక్క పేర గోత్రనామలతో స్వామివారికి నమక చమాకాలతో పంచామృత అభిషేకం, బిల్వార్చనలు నిర్వహించి, రాబోయే రాజకీయ మార్పు తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని నేతలు ప్రార్థించారు.? ఈ పూజా కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ "తెలంగాణ అస్తిత్వం కోసం, ప్రజల ఆకాంక్షల కోసం కవితక్క అడుగులు వేస్తున్నారు. ఏప్రిల్ 25న మేడ్చల్ వేదికగా జరగబోయే ప్రకటన ఒక చారిత్రాత్మక ఘట్టం కాబోతోంది. ప్రజలందరి ఆశీస్సులు ఆమెకు మెండుగా ఉన్నాయని" వారు ఆకాంక్షించారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు
# శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం మరియు మండల పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి ప్రజలతో కలసి పాల్గొన్నారు.



ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

ప్రధాన కార్యక్రమాల వివరాలు

చలివేంద్రం ప్రారంభం
యాదగిరిగుట్ట పట్టణంలోని బస్ స్టాండ్ మరియు పాతగుట్ట రోడ్డులో వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం (పట్టణం)
పట్టణంలోని 2వ వార్డు, 3వ వార్డుల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. రహదారి సౌకర్యాలు మెరుగుపడటం వల్ల ప్రజల రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు.

గౌరాయపల్లి గ్రామ అభివృద్ధి పనులు
యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
రైతులకు మద్దతు ధర కల్పించే లక్ష్యంతో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.



100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ
యాదగిరిగుట్టలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడం కోసం 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ చేశారు. భవిష్యత్తులో ఈ ఆస్పత్రి ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

శ్రీ వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ
పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ వడ్డే ఓబన్న విగ్రహాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం
పట్టణంలో నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టు బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడం ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, యాదగిరిగుట్ట ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, వ్యవసాయం, గృహ నిర్మాణం వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల అవసరాల మేరకు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

# కవితక్క నూతన రాజకీయ ప్రస్థానానికి మహేశ్వరం నియోజకవర్గంలో చారిత్రాత్మక ఘట్టం

## 'మహేశ్వరం'లో ట్రాక్టర్ల ర్యాలీతో దద్దరిల్లిన నియోజకవర్గ కేంద్రం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఏప్రిల్ 25 మేడ్చల్ వేదికగా చారిత్రాత్మక ప్రకటనకు మద్దతుగా కదిలిన రైతన్నలు.'ప్రశ్నించు - పోరాడు - పరిష్కరించు' నినాదంతో కొత్త పార్టీ ఆవిర్భావం. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు ఊరూరా సన్నద్ధం. మహేశ్వరం/రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఆడబిడ్డ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ప్రకటించబోయే నూతన రాజకీయ ప్రస్థానానికి మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గంలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఈ నెల 25వ తేదీన మేడ్చల్ వేదికగా జరగనున్న నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభకు మద్దతుగా, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యువజన విభాగం నాయకుడు కర్నాటి చంద్రకాంత్ నేతృత్వంలో రైతుల భారీ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ ర్యాలీని తెలంగాణ జాగృతి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంచాల వరలక్ష్మి, కోళ శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జ్ తాండ్ర శ్రీనివాసరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి కలిసి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల సాధికారత మరియు సర్వోదయ తెలంగాణే ధ్యేయంగా కవితక్క అడుగులు వేస్తున్నారని నాయకులు కొనియాడారు. "నీళ్లు-నిధులు నియామకాలు" అనే ఆకాంక్షలు గత మరియు నేటి ప్రభుత్వాల హయాంలో సంపూర్ణంగా నెరవేరలేదని, అందుకే "ప్రశ్నించు - పోరాడు - పరిష్కరించు" అనే నినాదంతో కవితక్క ప్రజల పక్షాన నిలబడతారని స్పష్టం చేశారు.


**20 ఏళ్ల పోరాట స్ఫూర్తి**

గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమంలోనూ, రాష్ట్ర ఆవిర్భావంలోనూ కవితక్క పోషించిన పాత్ర అద్వితీయమని, ఇప్పుడు సామాజిక మార్పు కోసం ఆమె చేపడుతున్న ఈ కొత్త ఉద్యమానికి ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 25న మేడ్చల్ వేదికగా జరిగే కొత్త పార్టీ ఆవిర్భావ సభకు జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుండి మహిళలు, యువకులు, రైతులు మరియు విద్యార్థులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేదభవాని, కటికల కోటేశ్వర్, రాయకంటి జగన్, కప్పాటి శివరామకృష్ణా రెడ్డి మరియు భారీ సంఖ్యలో రైతులు, యువకులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు పాల్గొన్నారు. కవితక్క రాకను ఆహ్వానిస్తూ ర్యాలీ పొడవునా వినిపించిన నినాదాలతో మహేశ్వరం మార్మోగింది.




# దళిత రత్న అవార్డు అందుకున్న జర్నలిస్ట్ రాపాక విజయరాజు..

**సంగారెడ్డి ఏప్రిల్ 20 హైదరాబాద్ పల్స్ న్యూస్ :** రాపాక విజయరాజును ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డు వరించింది. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని అంబేద్కర్ కళాభవన్‌లో ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ, బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఉత్సవాల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాపాక విజయరాజు ఈ అవార్డును అందుకున్నారు. ఉత్సవాల కమిటీ కో-చైర్మన్ సుదర్శన్ బాబు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్ చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని పొందారు. ఈ సందర్భంగా రాపాక విజయరాజు మాట్లాడుతూ, దళిత రత్న అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు, సామాజిక సాధికారత కోసం నా వంతు కృషిని మరింత ముమ్మరం చేస్తాను అని పేర్కొన్నారు. ఈ గుర్తింపునకు సహకరించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు, ఉత్సవాల కమిటీ సభ్యులకు, దళిత జర్నలిస్టుల ఫోరం కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దుమ్మాటి శివకుమార్, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, పరంజ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగత్ ప్రకాష్, శ్రీను, కర్రోళ్ల అన్నమ్మ, సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు కె.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఎక్కడికక్కడే ఆగిపోండి.. మేం చెప్పాకే జర్నీ మొదలుపెట్టండి: హోర్ముజ్‌లోని నౌకలకు ప్రభుత్వం ఆదేశం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, న్యూఢిల్లీ:** ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిలో రెండు భారత దేశ నౌకలపై ఇరాన్ దళాలు దాడి చేయడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా హార్మూజ్ జలసంధి దాటేందుకు పర్షియన్ గల్ఫ్‌లో వేచి ఉన్న భారత నౌకలకు ప్రభుత్వం కీలక సూచనలు చేసింది.భారతీయ నౌకలు లారాక్ ద్వీపానికి దూరంగా ఉండాలని, ఇండియన్ నేవీ ఆదేశిస్తేనే హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణించాలని అలర్ట్ చేసింది. హోర్ముజ్ జలసంధిని దాటడానికి వేచి ఉన్న అన్ని భారతీయ నౌకల భద్రతకు ఇండియన్ నేవీ భద్రత కల్పిస్తుందని చెప్పింది. అప్పటి వరకు వేచి చూడాలని సూచించింది.పశ్చిమాసియాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు పదకొండు భారతీయ నౌకలు హార్మూజ్ జలసంధిని దాటాయి. చివరగా దేశ్ గరిమ నౌక ఏప్రిల్ 18న దాటింది. అదే రోజు జగ్ అర్నవ్, సన్మార్ హెరాల్డ్ అనే రెండు భారతీయ నౌకలు హార్మూజ్ దాటేందుకు ప్రయత్నిస్తుండగా ఇరాన్ గార్డులు కాల్పులు జరపడంతో వెనుదిరిగాయి.ప్రస్తుతం 14 భారతీయ నౌకలు హోర్ముజ్‌ను దాటేందుకు పర్షియన్ గల్ఫ్‌లో వేచి ఉన్నాయి. ఇండియన్ నేవీ ఈ నౌకలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతుంది. తమ అనుమతి లభించిన తర్వాతే ముందుకు సాగాలని చమురు నౌకలను నేవీ హెచ్చరించింది.

హార్మూజ్ మళ్లీ క్లోజ్

ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో హార్మూజ్ జలసంధిలో విధించిన ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. హార్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలకు అనుమతి ఇస్తామని ప్రకటించింది. అయితే.. హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచామని ఇరాన్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్ తెరిచినా ఒప్పందం ప్రకారం మా లావాదేవీలు పూర్తయ్యాకే హార్మూజ్ జలసంధి ద్వారా పూర్తి స్థాయిలో నౌకల రాకపోకలు జరుగుతాయని చెప్పారు. హార్మూజ్ జలసంధి రాకపోకలకు తెరిచి ఉందని ఇరాన్ చేసిన ప్రకటనను స్వాగతిస్తూనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.




# క్రషర్ వద్ద బహిరంగ చర్చకు కాంగ్రెస్ సిద్ధం : నమిల మహేందర్ గౌడ్

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలో 322 సర్వే నెంబర్ లోని క్రషర్ వద్ద మంగళవారం 21వ, తేదీ బహిరంగ చర్చకు సిద్ధమని కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. సోమవారం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మండలంలోని ప్రజా ప్రతినిధులు నాయకులు సీనియర్ కార్యకర్తలు విలేకరులతో మాట్లాడుతూ క్రషర్ కు సంబంధించిన పూర్తి ఆధారాలతో వస్తున్నట్లు, క్రషర్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దే అనే ఆధారాలు ఏమైనా ఉంటే తీసుకురావాలని బిఆర్ఎస్ నాయకులకు సవాల్ చేశారు



# వేసవిలో త్రాగునీటి సరఫరాపై కలెక్టర్ హరిత దృష్టి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా మారుమూల గ్రామాలకు వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత ఆదేశించారు. సోమవారం మిషన్ భగిరథ జిల్లా కార్యాలయం, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని నిర్దేశించారు. నీటి సరఫరాలో జాప్యం జరిగిన చోట ఇంజినీరింగ్ అధికారులు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, నీరు అందని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో మిషన్ భగిరథ ఈఈ సిద్దిక్, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు

# బసవేశ్వర జయంతి సందర్భంగా కలెక్టర్ హరిత నివాళి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ ఆసిఫాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి శ్రీ బసవేశ్వర జయంతి నిర్వహించారు. కలెక్టర్ హరిత, రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ కలిసి బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. 12వ శతాబ్దపు తత్వవేత్త, సంఘ సంస్కర్త, లింగాయత్ స్థాపకుడైన బసవేశ్వరుడు కుల వివక్ష, వర్గ భేదాలు, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని కలెక్టర్ వివరించారు. సమానత్వం, ప్రేమ, భక్తిని బోధిస్తూ విశ్వగురువుగా గుర్తింపు పొందిన ఆ మహనీయుని చరిత్రను భావితరాలకు అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# కాగజ్ నగర్ లోమార్క్‌ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం బీట్ మార్కెట్లో సోమవారం మార్క్‌ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని సిర్పూర్ శాసనసభ్యుడు డా. పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. రైతులకు రూ.2,400 మద్దతు ధర లభించేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావులతో చర్చించి సిర్పూర్ నియోజకవర్గంలో రెండు కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయించారు. రెండో కేంద్రం కౌటాలలో త్వరలో ప్రారంభం కానుంది.దళారులకు తక్కువ రేటుకు మక్కలు అమ్ముకోకుండా రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, డీసీఓ మోహన్, పీఏసీఎస్ కార్యదర్శి సతీష్ గౌడ్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శికి షోకాస్ నోటీసు జారి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం బొందుగుల గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు కు సోమవారం ఎంపీవో ఆవుల కిషన్ సంజాయిషీ కోరుతూ షోకాజు నోటీసు జారీ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల కోసం కార్యాలయం ఎదుట ఈ నెల 18వ తేదీన నిరసన తెలిపిన విషయం వార్త దినపత్రికలో ప్రచురితం కాగా స్పందించిన ఎంపీఓ షోకాజ్ నోటీసు జారీ చేశారు

# మంగీ ఆశ్రమ పాఠశాలపై ఎంపీడీఓ తనిఖీ





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలోని మంగీ గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సోమవారం ఎంపీడీఓ మల్లేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతులు, విద్యాబోధన తీరును పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో నిత్యావసర సరుకుల నిల్వలు, నాణ్యతను తనిఖీ చేసి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. పరిశుభ్రత, బోధనలో నిర్లక్ష్యం వద్దని సూచించారు. కార్యక్రమంలో కనక శ్రీకాంత్, జగేరావు పాల్గొన్నారు.

# ఫోటో విధానంతో ఉపాధి కూలీల ఇబ్బందులు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలో ఉపాధి హామీ పనుల్లో ఫోటో (మస్టర్) విధానం కారణంగా కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫోటో నమోదు కాకపోతే కూలి నిలిపివేయడంతో చేసిన పని వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నెట్ సమస్యలతో ఫోటోలు అప్‌లోడ్ కాకపోవడం సాధారణమైందని తెలిపారు. మూడు నెలలుగా వేతనాలు బకాయి ఉండటంతో ఆర్థిక ఇబ్బందులు పెరిగాయి. సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 21న సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.

# ఇంద్రవెల్లి అమరవీరులకు ఆదివాసీ సేన నివాళి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల కేంద్రంలోని కుమ్రం భీమ్ భవనంలో సోమవారం ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరిగింది. ఆదివాసీ సేన నాయకులు అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ఆదివాసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని జిల్లా అధ్యక్షుడు కొట్నాక గణపతి స్పష్టం చేశారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం మరింత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కూడ్మేత, తులసిరాం కొట్నాక, ఆత్రం లక్ష్మణ్, సిడం భగవంత్ రావు తదితరులు పాల్గొన్నారు

# తిర్యాణి పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సై పి. సుబ్బారావు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
చెన్నూరు నుంచి బదిలీపై వచ్చిన పీ. సుబ్బారావు సోమవారం తిర్యాణి పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది స్వాగతం పలికారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని, అనుమానాస్పద సంఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సుబ్బారావు కోరారు. నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లాల్‌సింగ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మహిళా కానిస్టేబుళ్లు జ్యోతి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మహిళా బిల్లుకు వ్యతికంగా

# ఓటు వేసి చారిత్రాత్మక తప్పు చేసారు

### మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** పార్లమెంటులో మహిళా బిల్లులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ మిత్రపక్షాలు చేసిన ఓటింగ్ ను వ్యతిరేకిస్తూ సోమవారం సాయంత్రం రాజపేట మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మహాత్మా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ ఇతర పార్టీలను విమర్శిస్తూ నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ దిష్టిబొమ్మల దగ్ధం యత్నాన్ని ఎస్ఐ లింగారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్, ఇండియా కూటమి మహిళా బిల్లుకు వ్యతికంగా ఓటు వేసి చారిత్రాత్మక తప్పు చేయడం జరిగిందని, మహిళల హక్కును దెబ్బతీయడమే కాకుండా వారు వేసిన ఓటు మహిళలకు గుండెల్లో పొడిచిన కత్తి పోటు లాంటిదని ఈ ద్రోహం మహిళలు ఎప్పుడు మర్చిపోరని ప్రతి ఎన్నికల్లో బుద్ధి చెబుతారని కాంగ్రెస్, ఇండియా కుటమి నాటకాలు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల రమేష్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బూర్గు మౌనిక, జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ బూర్గు రాణి, మాజీ జెడ్పిటిసి దాచేపల్లి రాజు, మాజీ మండల అధ్యక్షులు కాయితి బాల్రెడ్డి, పుట్ట వీరయ్య పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శంకర్, మండల ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, భుర్గు శేఖర్ రెడ్డి, మార్కశివ, బర్మా శ్రీశైలం, బొంగొని నర్సిములు, చాపురం శ్రీశైలం, చిగుళ్ల బీరయ్య, బిర్రు సురేష్, సంఘం వేణు, బండి సిద్ధులు, చిన్నం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం మల్లగూడెం గ్రామంలో నూతన ఐకేపీ కేంద్రం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మల్లగూడెం సర్పంచ్ జెన్నపల్లి బాలరాజ్ రెడ్డి, రాజపేట పిఎసిఎస్ సీఈవో శిలువేరు శేఖర్ గౌడ్, ఉపసర్పంచ్ రెడ్డబోయిన కవిత రాజు, వార్డు సభ్యులు, నీల కనకమ్మ రాములు, గొడుగు బ్రహ్మయ్య, నీల జహంగీర్, గొడుగు కల్పన కనకయ్య, బోయిని నాగరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ డైరెక్టర్ జెన్నపల్లి ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు ,ప్రజలు రైతులున్నారు. కేంద్రం కోరిన వెంటనే అనుమతి ఇచ్చి ఏర్పాటు చేయుటకు సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి, సర్పంచ్, పాలకవర్గం, గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జనగణనలో భాగంగా ముందుగా ఇళ్ల సర్వే, ఆ తర్వాత జనాభా లెక్కింపు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల తహసీల్దార్ వల్లపు ప్రదీప్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం జనగణనకు మండల యంత్రాంగం సిద్ధమవుతోంది. ముందుగా ఇళ్ల లెక్కింపు, ఆ తర్వాత జనాభాను లెక్కించనున్నారు. ఈనెల 26 నుంచి ప్రజలకు స్వీయ గణన నమోదుకు అవకాశం ఇచ్చారు. మే 11 నుంచి జూన్ 3వ తేదీ వరకు క్షేత్రస్థాయి గృహాల సమాచారాన్ని సేకరించ సున్నారు. 2027 ఫిబ్రవరి 10వ తేదీ నుంచి జనగణన చేపట్టనున్నారు. ఇందుకోసం సిబ్బందికి ఇప్ప టికే పలు దఫాలుగా శిక్షణ ఇవ్వగా.. ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు ఆరు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ప్రతి 600 నుంచి 800 మంది జనాభాకు ఒక ఎన్యుమరేటర్ ప్రతి ఆరు గురు ఎన్యుమరేటర్లను ఒక సూపర్వైజర్ పర్యవేక్షిస్తారు. మండలంలో మొత్తం 78 మంది సూపర్వైజర్లు శిక్షణ పొందుతుండగా 79 భాగాలుగా తాసిల్దార్ వల్లపు ప్రదీప్ విభజించారు. మే 11నుంచి జూన్ 9వ తేదీ వరకు ఎన్యు మరేటర్లు సర్వే చేయనున్నారు. తొలిదశలో క్షేత్ర స్థాయి గృహాల సమాచారాన్ని సేకరిస్తారు. 23 గ్రామ పంచాయతీల లో ఇళ్ల జాబితాలను రూపొందిస్తారు. ఆయా ఇళ్లలోని కుటుంబాల జీవన స్థితిగతు లను గుర్తిస్తారు. ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల్లో ఎన్ని గృహాలు ఉన్నాయో గుర్తించి, ప్రాంతాలవారీగా మ్యాప్లను రూపొందిస్తారు. 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్న జనగణన సర్వేలో కుటుంబంలోని ఇతర సభ్యుల వివరాలను సేకరిస్తారు. తొలిదశ సర్వేలో నివాస గృహం స్థితి, వాహనాలు, ఆహారపు అలవాట్లతోపాటు 38 రకాల ప్రశ్నలు ఉంటాయి. పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే ఈ సర్వే కొనసాగుతుంది. జిల్లాస్థాయి 10 మంది అధికారులు ఇళ్ల జాబితా, ఆ కుటుంబాల జీవనస్థితిగతుల నమోదును పరిశీలిస్తారు. జనాభా గణన ప్రధాన అధికారిగా కలెక్టర్ వ్యవహరించనున్నారు. ఆయనకు సహాయ ముఖ్య జిల్లా జనగణన అధికారిగా అదనపు కలెక్టర్ ఉంటారు.

**26 నుంచి మే 5 వరకు స్వీయగణన**

జనగణనలో తాజాగా స్వీయ గణన నమోదు ప్రక్రియ తీసుకువచ్చారు. ఈనెల 26 నుంచి మే 5వ తేదీ వరకు ఈ కార్యక్రమం ఉంటుంది. ప్రజలు తమ కుటుంబ వివరాలు, నివాసం వంటి పలు అంశాలు ప్రభుత్వం ఇచ్చిన ఆన్లైన్ పోర్టల్ ఎస్. ఈ .సెన్సస్. గోవ్ .ఇన్ లో స్వయంగా నమోదు చేయాలి. ఎన్యుమ రేటర్ ఇంటికి వచ్చి అధికారిక వెబ్సైట్ లో వివ రాలను నమోదు చేసి సబ్మిట్ చేస్తారు. ఇందుకోసం ప్రతి ఇంటికి ఒక ప్రత్యేక ఐడీ ఇస్తారు. ఫీల్డ్ ఎన్యుమ రేటర్ ఈ డేటా ఐడీని ధ్రువీకరిస్తారు. జనగణనకు సంబంధించి మొదటి దశ శిక్షణ తరగతులు శనివారం నుంచి ప్రారంభం కాగా , క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియను పక ద్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తహసిల్దార్ వల్లపు ప్రదీప్ తెలిపారు. జనగణన విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఈనెల 18, 20, 21 తేదీల్లో మొత్తం మూడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు, రెండవ బ్యాచ్ కు మరో మూడు రోజులు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తమకు కేటాయించిన కేంద్రాలకు నిర్ణీత సమయానికి హాజరుకావాలని సూచించారు. జనగణనలో సాంకేతికత వినియోగం పెరిగిన నేపథ్యంలో, మొబైల్ యాప్ల నిర్వహణ, డాటా ఎంట్రీ, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లపై సిబ్బందికి నిపుణులతో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జనగణన సమయంలో పాటించాల్సిన విధివిధానాలు, బాధ్యతలపై ప్రతి ఒక్కరూ



స్పష్టత కలిగి ఉండాలని పేర్కొ న్నారు. జనగణన దేశ భవిష్యత్ ప్రణాళికలకు కీలకమైనదని, ఇందులో ఎలాంటి తప్పులకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా వివ రాలు నమోదు చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించొద్దని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలు విజయవంతమయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తహసిల్దార్ వల్లపు ప్రదీప్ కోరారు

# అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట సెక్టార్ పరిధిలోని రాజపేట మండల కేంద్రంలోని 4 అంగన్వాడి కేంద్రాలు కలిసి అంగన్వాడి కేంద్రం -1 సెంటర్ లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ ఉపసర్పంచ్ నెమిల కేదారి హాజరయ్యారు. అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని చెప్పారు పిల్లలను మరిన్ని మంచి ఆక్టివిటీస్ చేసి పిల్లల్ని మరింత తీర్చిదిద్ది ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఉమా, దివ్యాంగుల టీచర్ సంధ్య, ఉప్పల స్వప్న, నాగార్జున, అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, పార్వతీ, భారతి, చంద్రకళ, తల్లులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రేషన్ బియ్యం కాజేస్తున్నారని ఫిర్యాదు..

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం చల్లూరు గ్రామంలో రేషన్ డీలర్ అన్నపూర్ణ కార్డు కింద రావాల్సిన 35 కిలోలకు బదులు 24 కిలోలు ఇస్తూ మిగతాది కాజెస్తున్నారని తసిల్దార్ కు, జిల్లా సివిల్ సప్లై అధికారులకు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు సోమవారం తెలిపారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం చల్లూరు కు చెందిన బడే నరసింహారావు కు 2023 నుండి అన్నపూర్ణ రేషన్ కార్డు ఉండగా ప్రతినెల 24 కిలోలు రేషన్ బియ్యం మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ఇటీవల హైదరాబాదులో నరసింహారావు కుమారుడు బడే రాకేష్ కుమార్ రేషన్ బియ్యం తీసుకోగా అక్కడ 35 కిలోలు ఇచ్చారని ఇప్పుడు మూడు నెలలు కలిపి చల్లూరు లో రేషన్ తీసుకోగా 72 కిలోలు మాత్రమే ఇచ్చారని ఇదేమిటని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసి న్యాయం చేయాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు సర్పంచ్ గంధమల్ల నవనీత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** దళారులను నమ్మి ఆరుగాలం శ్రమించి పండించిన పంటను విక్రయించి మోసపోవద్దని సర్పంచి గంధమల్ల నవనీత నర్సింలు కోరారు. సోమవారం జాల గ్రామంలో ఐకెపి, పిఎసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంధమల్ల నవనీత నర్సింలు, ఉపసర్పంచ్ కొల్లూరు లావణ్య కరుణాకర్, ఏఈవో భవ్యత, ఏపీఎం మురారి, ఉమేష్, ఠాకూర్ ధర్మేంద్ర సింగ్, కాయతి బాల్ రెడ్డి, కొండం ధనమ్మ, దొమ్మాట లక్ష్మి, బత్తుల బాలయ్య, భాగ్యమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు..

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.